క్లుప్తంగా

నేడు విద్యుత్ సరాఫరాలో అంతరాయం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ దివ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వేల్, అల్లందేవిచెర్వు, నాగవారిగూడెం, మల్లారెడ్డిగూడెం, గొల్లగూడెం, మర్రిగూడెం, ఎర్రగుంట, కంకణాలగూడెం గ్రామాల్లో ఉదయం 8నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరాఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ ప్రదీప్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు(ఎం), పోసానికుంట, తుక్కాపురం, కొరటికల్ గ్రామాల్లో మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

తుర్కపల్లి : మండలంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10గంటల నుంచి 1గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సోమవారం విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ధర్మారం, ముల్కలపల్లి, మల్కాపూర్, వాసాలమర్రి, మంచిరోల్‌మామిడి, డీబి తండా, జేతిరాంతండా, రాంపూర్‌తండా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

కల్తీ కల్లు అమ్మితే చర్యలు

తుర్కపల్లి: కల్తీ కల్లు అమ్మితే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్ఐ విజయ సారధి అన్నారు. మండలంలోని దత్తాయిపల్లి గ్రామంలోని కల్లు స్థావరాలను సోమవారం ఆయన తనఖీ చేశారు. కల్లును పరిశీలించి స్వచ్ఛమైన కల్లుగా నిర్ధారించారు. ఎవరైనా కల్తీ కల్లు తయారు చేసినా.. విక్రయించిన వెంటనే సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ కుమార్,రంగయ్య, గౌడసంఘం అధ్యక్షుడు నాగరాజు, ఎరుకల స్వామి, వెంకటేష్, బాలయ్య, పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

ఆలేరు : ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యపై వార్డు మాజీ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్‌రెడ్డి, స్థానికులు సోమవారం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వార్డులో పర్యటించారు. రెండు రోజుల్లో వార్డులో తాగునీటి సరఫరా అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఆయన వ వెంట మున్సిపల్ బిల్ కలెక్టర్ యాదగిరి ఉన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

భువనగిరిటౌన్ : గీత కార్మికులకు రావాల్సిన ఎక్స్‌గ్రేషియా డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులందరికీ కాటమయ్య కిట్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీర్ కష్టయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, అంతటి అశోక్ సంఘం జిల్లా నాయకులు పాండాల మైసయ్య, మట్ట బాలరాజు, గడ్డమీది సోములు, మచ్చ భాస్కర్, ముఖేష్, అంజయ్య పాల్గొన్నారు.

పాఠశాలలో క్షుద్రపూజల కలకలం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో క్షుద్రపూజల కలకలం రేపింది. గుర్తు తెలియని వ్యక్తులు ప్రధానోపాధ్యాయుడి తరగతి గది ఎదుట పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో క్షుద్రపూజ చేశారు. ఉదయం పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు, విద్యార్థులు గమనించి భయాందోళనకు గురయ్యారు. ఆకతాయిలా, మరెవరైనా వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే క్షుద్రపూజలు చేశారా.. తెలియాల్సి ఉంది.

పేదలకు ఇళ్లు ఇవ్వాలని వినతి

వలిగొండ : నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో 64 ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయన్నారు. మండల కేంద్రంలోని జనాభాను దృష్టిలో పెట్టుకుని 200 ఇళ్లు అదనంగా మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో గర్దాసు నర్సింహ, శీలం ఇందిరా, కొండూరు సత్తయ్య, యాదగిరి, మేడిగ శోభ, ఆదిమూలం లలిత, బల్వీర్ సింగ్, నాగమణి, నర్సింహ, సమ్మయ్య, అనిత పాల్గొన్నారు.

పశుగ్రాసంపై అవగాహన

రాజాపేట : పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో సోమవారం పాడిరైతులకు పశుగ్రాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మోతీలాల్ పలువురు రైతులకు దశరథగడ్డి విత్తనాలు, న్యూట్రీఫుడ్ విత్తనాలను అందజేశారు. కార్యక్రమంలో భువనగిరి ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ గోపిరెడ్డి, మండల పశువైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి, డాక్టర్ భాస్కర్, పాల సంఘం చైర్మన్లు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

శునకాలు.. జనాలు బెంబేలు

- వీధుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు
- గొర్రెలు, మేకల మందలపై దాడులు
- బయటకు వెళ్లాలంటేనే జంకుతున్న ప్రజలు
- కుక్కల బెడదను అరికట్టాలని వేడుకోలు


పారుపల్లిలో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు

ఆత్మకూరు(ఎం) : ఇంటి నుంచి పక్క వీధిలో ఉన్న కిరాణా షాపునకు వెళ్లాలంటే భయం.. రోడ్డుపై నడవాలంటే ఆందోళన.. నిత్యం వెళ్లే ప్రాంతమైనా అప్రమత్తంగా ఉండాల్సిందే.. రాత్రి వేళ అయితే పరిస్థితి మరింత భయానకం.. దీనికి కారణం వీధి కుక్కలే. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కు క్కల కట్టడికి అధికారులు పదేళ్లుగా చర్యలు తీసుకోకపోవడంతో ఇటీవల వాటి సంఖ్య విపరీతంగా పెరిగింది. ఏ వీధికి వెళ్లిన కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తుండడంతో జనాలు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా కూరెల్ల, పల్లెర్ల, లింగరాజుపల్లి, పారుపల్లి, రహీంఖాన్‌పేట, సింగారం, పారుపల్లి, టి. రేపాక, ఉప్పలపహడ్, కప్రాయపల్లి గ్రామాల్లో వీధి కుక్కల బెడద మరీ ఎక్కువగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కుక్కలు స్వైరవిహారం చేస్తుండటంతో ప్రజ లు ఇళ్ల నుంచి బయటకు రావాలాంటే జంకుతున్నారు. బడి నుంచి తమ పిల్లలు ఇంటికి చేరే వరకు తల్లిదండ్రులను భయం వెంటాడుతూనే ఉంది. పాఠశాలకు వెళ్లి వచ్చే విద్యార్థులు రోడ్లపై నడుచుకుంటూ వచ్చే క్రమంలో కుక్కల గుంపులు వెంటబడుతున్నాయి. ఒంటరి మహిళలు, చిన్నారులపై తరచూ దాడులకు తెగబడుతున్నాయి. రోడ్లపై నుంచి వెళ్లే వాహనదారులపై కూడా దాడులు చేస్తున్నాయి. దీంతో కుక్కలను చూస్తేనే జనాలు జంకుతున్నారు.

కోళ్ల ఫారాల ఏర్పాటుతో..

గ్రామాల శివారులో ఇటీవల కోళ్లఫారాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. వ్యవసాయ బావుల వద్ద సైతం కోళ్ల ఫారాలను ఏర్పాటు చేస్తున్నారు. మండలంలో సుమారు 50కి పైగా కోళ్ల ఫారాలు ఉన్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అయితే కోళ్ల ఫారాల నిర్వాహకులు చనిపోయిన కోళ్లను, కోళ్ల వ్యర్థాలను ఆరుబయట పారవేస్తున్నారు. వాటిని తినడానికి అలవాటు పడిన కుక్కలు రక్తానికి రుచిమరుగుతున్నాయి. రాత్రివేళల్లో గుంపులుగా సంచరిస్తూ పాడి గేదెలు, గొర్రెల మందలపై కుక్కలు దాడులు చేస్తున్నాయి. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. కుక్క కాటుకు మండల కేంద్రంలో వైద్యం అందకపోవడంతో జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామాల్లో కుక్కల నివారణకు ప్రత్యేక చర్య తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మందులు లేవన్నారు



నెల రోజుల క్రితం నామీద కుక్కలు దాడి చేసి ఆయ పరిచాయి. ఆత్మకూరు(ఎం) ప్రభుత్వ ఆస్పత్రికి వైద్యం కోసం వెళ్తే మందులు లేవన్నారు. అక్కడ నుంచి భువనగిరికి పోయాను. రూ. 2వేల వరకు ఖర్చయ్యాయి. అధికారులు స్పందించి గ్రామాల్లో కుక్కల నివారణకు చొరవ తీసుకోవాలని కోరుతున్నాం.

– నాగవెల్లి నర్సింహచారి, పారుపల్లి

పట్టించుకోవడం లేదు



గ్రామానికి సమీపంలో విచ్చలవిడిగా కోళ్ల ఫారాలను ఏర్పాటు చేశారు. కోళ్ల వ్యర్థాలను, చనిపోయిన కోళ్లను ఆరబయటే పడేస్తున్నారు. వాటిని తినడానికి అలవాటు పడిన కుక్కలు క్రూరంగా మారి మనుషులు, పాడి గేదెలు, గొర్రెలు, మేకలపై దాడులు చేస్తు న్నాయి. కుక్కలను నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు.

– దయ్యాల కుమారస్వామి, పారుపల్లి

నోటీసులు అందజేస్తాం



కుక్కల చంపివేయడం ఎలాంటి అధికారాలు మాకు లేవు. కోళ్ల వ్యర్థాలను, చనిపోయిన కోళ్లను ఆరుబయట పారేసే కోళ్ల ఫారాలపై చర్య తీసుకుంటాం. గ్రామాల వారీగా కోళ్ల ఫారాలను పరిశీలించి అవసరం అనుకుంటే కోళ్ల ఫారాల యజమానులకు నోటీసులు అందజేస్తాం.

– జె. రాములు నాయక్, ఎంపీడీఓ

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

- ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మానవ హక్కుల ప్రొటెక్షన్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల హక్కులపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. తరగతి గదియే దేశ భవిష్యత్‌కు నాంది పలుకుతుందన్నారు. విద్యార్థులు విలువలు పాటిస్తు కష్టపడి చదవి తల్లిదండ్రులకు, పుట్టిన గడ్డకు, దేశానికి పేరు తేవాలన్నారు. పదిమందికి మేలు చేసే విధంగా విద్యార్థులు తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జలందర్ రెడ్డి, ఎంఈఓ సుంకోజు భాస్కర్, మానవ హక్కుల ప్రొటెక్షన్ వెల్ఫేర్ అవర్నెస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ మాధవాచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధికి కృషి

సంస్థాన్ నారాయణపురం : సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నామని నేచర్ రీస్టోరేషన్ సెంటర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ రినీ అన్వేషి అన్నారు. నేచర్ రీస్టోరేషన్ సెంటర్ ఆధ్వర్యంలో మండలంలోని ఐదు దోనాలతండాలో సోమవారం గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుస్తులు, స్వెట్టర్లు, పాదరక్షలు అందజేశారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు, మహిళలకు శానిటరీ నాప్‌కిన్స్ పంపిణీ చేశారు. తండావాసులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంపాదించిన దానిలో కొంత సమాజ అభివృద్ధికి ఖర్చు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేచర్ రీస్టోరేషన్ సెంటర్ సభ్యులు కళ్యాణ్, రజిని, అబద్, ప్రభాకర్, విద్య, శ్రీనివాస్‌రెడ్డి, అజయ్, అనెత్, వివేక్, కరుణ, సబీన, శ్వేత, సుధ, శిల్ప, శాంతి, వీణ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదిన వేడుకలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ దంపతులు గుర్రం కవితాలక్ష్మీనర్సింహా రెడ్డి 41 మంది పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు. పాటిమట్లలో మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, నోట్‌బుక్‌లు, అందజేశారు. ఎమ్మెల్యే ను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో సమీర్, నర్సింహ, రామచంద్రు గౌడ్, స్వామిరాయుడు, దశరథ, శ్రవణ్‌కుమార్, వీరస్వామి, నర్సింహ చా రి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు అమ్మినా.. కొన్నా నేరమే

- కలెక్టర్ హనుమంతరావు


రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

గుండాల : ప్రభుత్వ భూములు అమ్మినా..కొన్నా నేరమే అవుతుందని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాదాబైనామాలో దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను హైకోర్టు తీర్పు అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిష్కరిస్తామన్నారు. కొంత మంది రైతులు ఆర్ఎస్ఆర్ తక్కువగా ఉందని, మిగులు భూమికి దరఖాస్తు చేసుకున్నారన్నారు. పహాణీలో, పాత పుస్తకాలలో తమకు భూమి ఉందని దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. గోదావరి జలాల కాలువల నిర్మాణం కోసం భూములు రెండుసార్లు కోల్పోయిన రైతుల నివేదికను పరిశీలించి భూ భారతిలో పరిష్కరిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ప్రతి వారం అన్ని స్థాయిల్లో ఉన్నతాధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులు ఖాతాల్లో జమ అవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.హరికృష్ణ, ఎంపీడీఓ పి.దేవేందర్‌రావు, ఎంపీవో సలీమ్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక తదితరులు ఉన్నారు.

'ర్యాంప్' ప్రాజెక్టుపై అవగాహన పెంచుకోవాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

గుండాల : సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు నెలకొల్పడానికి ఏర్పాటు చేసిన ర్యాంపు ప్రాజెక్టుపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్‌కుమార్ అన్నారు. పంచాయతీ కార్యదర్శులకు, మండల స్థాయి అధికారులకు సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ అందజేసే సంక్షేమ పథకాలను తెలుసుకుని ప్రతి వ్యక్తి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన డీఈఈపీ పోర్టల్ పోస్టర్లను ఆవిష్కరించారు. గ్రామాల్లో ఉన్న నిరుద్యోగులు డీఈఈపీలో నమోదు చేసుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి.దేవేందర్‌రావు, ఎంపీఓ సలీమ్, ఏఓ శ్రీనివాసులు, ఐబీ పరమేశ్వర్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, ఈడీపీ అసిస్టెంట్ మేనేజర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత రుణమాఫీ నిబంధనలు సవరించాలని వినతి

భువనగిరిటౌన్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా పథకాలకు సంబంధించిన నిబంధనలు సవరించాలని కోరుతూ చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, గుర్రం నర్సింహ, చేనేత కార్మిక సంఘం నాయకులు చింతకింది సోమరాజు, తుమ్మ శ్రీను, ముషం శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమగ్ర విచారణ జరపాలని..

మండలంలోని తూప్రాన్‌పేట గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలలో విద్యార్థి సంధ్య మృతిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల రాహుల్ ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్ భాస్కర్ రావు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులు ఉన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలని..

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని సర్వే నంబర్ 8లో అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలను కేటాయించాలని కోరుతూ చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో చెక్క వెంకటేష్, పోతు ప్రవీణ్,చౌడబోయిన పరుషరాములు, తెద్దు ఆంజనేయులు, ఓదయ్య, చౌడబోయిన కనకయ్య, పొన్నబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని ఆలయాల్లో పూజలు


యాదగిరిగుట్ట రూరల్ : చొల్లేరు ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని చొల్లేరు గ్రామంలో వర్షాలు కురవాలని కోరుతూ మహిళలు సోమవారం బతకమ్మ, కప్పకాముడు ఆటలు ఆడారు. మహిళలు జల బిందెలతో నీళ్లు తీసుకెళ్లి గ్రామంలోని స్వయంభూ శంభు లింగేశ్వరస్వామి వారి ఆలయంలో శివుడికి జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మాజీ ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ, మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, కురుమ సంఘం అధ్యక్షుడు యాదయ్య, శ్రీనివాస్, బిక్షపతి, శ్రీకాంత్, శ్రీశైలం, లావణ్య, మల్లయ్య, కృష్ణవేణి, ఇందిరమ్మ, వసంత, కలమ్మ, సరస్వతి, రమ్య, మంజుల, కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో, మండలంలోని రహీంఖాన్ పేటలో మహాలింగేశ్వర స్వామి దేవాలయాల్లో వర్షాలు కురవాలని కోరుతూ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బిందెలతో శివలింగానికి జలాభిషేకం చేశారు. చుట్టుకాముడు ఆడారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు గుండెగాని అయిలయ్య, బూరుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరు(ఎం) : పూజలు నిర్వహిస్తున్న మహిళా భక్తులు

ప్రభుత్వ స్థలం ఆక్రమణను అడ్డుకున్న తహసీల్దార్

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణానికి చేస్తున్న ప్రయత్నాన్ని తహసీల్దార్ అంజిరెడ్డి అడ్డుకున్నారు. భువనగిరి మున్సిపాలిటీ పరిధి హుస్సేనాబాద్‌లోని 107 సర్వే నంబర్లలో గతంలో కొందరికి ఇళ్ల ప్లాట్లు కేటాయించారు. ఓ వ్యక్తి ఇల్లు నిర్మించుకోవడానికి సోమవారం ముగ్గు పోశాడు. గమనించిన మరికొందరు.. ప్రభుత్వ స్థలంలో ఇళ్లు ఎలా నిర్మిస్తావని ప్రశ్నించగా.. నా ఇష్టమని ఎదిరించాడు. ఈ విషయాన్ని సదరు వ్యక్తులు ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు తహసీల్దార్ పునాది తవ్వకాన్ని ఆపించారు. ప్రభుత్వ స్థలం ఆక్రమించే ప్రయత్నం సరికాదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నియోజకవర్గ సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి


కరపత్రం ఆవిష్కరిస్తున్న అఖిలపక్ష నాయకులు

రామన్నపేట : రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేసేందుకు ఐక్యంగా ఉద్యమించాలని పలువురు అఖిలపక్షం నాయకులు పిలుపునిచ్చారు. నియోజకర్గ ఏర్పాటు ఆవశ్యకతను తెలియజేస్తూ నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి లింగయ్య, ఎస్కే చాంద్, కమ్మంపాటి శ్రీనివాస్, నల్ల నరేందర్, పల్లపు దుర్గయ్య, ఎర్ర రమేష్, మీర్జా ఫజల్‌బేగ్, పోతరాజు శంకరయ్య, గంగాపురం యాదయ్య, వర్కాల గోపాల్, జెట్టి శివప్రసాద్, సత్తయ్య, బాలగోని గణేష్, నర్సింహాచారి, బాలగోని అశోక్, కల్లెం రామచంద్రం, వీరమల్ల ముత్తయ్య, రాపోలు రమేష్, అమరేందర్‌రెడ్డి, ఆకిటి శంకర్, ఎర్ర భిక్షపతి, రమేష్, కృష్ణ, నరేందర్, సత్యనారాయణ, తిరుమలేష్, రాజు, మధు, ఉపేందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


వినతిపత్రం అందజేస్తున్న చేనేత కార్మికులు

భువనగిరిటౌన్ : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాని చేనేత జౌళిశాఖ ఏడీ శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వం నేత కార్మికులకు అందజేస్తున్న నేతన్న భరోసా పథకంపై సోమవారం జౌళిశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ నేత కార్మికులకు నేతన్న భరోసా పథకం ద్వారా ఏడాదికి వీవర్‌కు రూ. 18వేలు, అనుబంధ కార్మికుడికి రూ. 8వేల నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేస్తున్నట్లు తెలిపారు. షరతులు లేకుండా నేతన్న భరోసా పథకాన్ని జియోట్యాగ్ కలిగి ఉన్న కార్మికులకు రుణాన్ని నేరుగా అందజేయాలని కోరుతూ చేనేత కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఓ రాజేశ్వర్‌రెడ్డి, ఏడీఓ సాయికుమార్, బాలమోహన్‌రెడ్డి, సత్యనారాయణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు ప్రకటించాలి

బొమ్మలరామారం : పీఆర్సీ, పెండింగ్ డీఏలు ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్ర కార్యదర్శి సీ.వీ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంతో పాటు పలు పాఠశాలల్లో సోమవారం తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం (సీజీహెచ్ఎస్) మాదిరిగానే హెల్త్ కార్డులను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బంధారపు నరసింహ, మండల అధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కార్యదర్శి గోదుమకుంట వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు రమేష్ పాల్గొన్నారు.

సీఎం సభకు బస్సులు..ప్రయాణికులకు తిప్పలు



ఆత్మకూరు(ఎం) స్టేజీ వద్ద బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

ఆత్మకూరు(ఎం): సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో సోమవారం జరిగిన సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు జనాన్ని తరలించేందుకు పలు డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులను కేటాయించారు. దీంతో డిమండలానికి వచ్చే బస్సులు రాకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి రోడ్లపై ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఒకటి రెండు బస్సులు రాగా వాటిలోనే కిక్కిరిసి ప్రయాణించారు. బస్సు సర్వీసులను రద్దు చేయడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

సంక్షిప్త సమాచారం

కోక భిక్షంకు సన్మానం

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన బీఆర్ ఫౌండేషన్ చైర్మన్, భారత్ సేవా రత్న అవార్డు గ్రహీత కోక భిక్షంను సోమవారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరవింద రాయుడు, ఉప్పలయ్య, శశికుమార్, వెంకటేశ్వర్లు, మర్రి జయశ్రీ, రామ్‌ప్రసాద్, వెంకటాచారి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి

చౌటుప్పల్ : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 7,8,15,19వార్డుల్లో ఆయన పర్యటించారు. ఆయన వెంట మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్ తదితరులు ఉన్నారు.

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

రాజాపేట : మండలంలోని దూదివెంకటాపురం ఉన్నత పాఠశాలలో ప్రహరీ నిర్మాణ పనులకు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుంచు విజయలక్ష్మి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

మండలంలోని పుట్టగూడెం గిరిజన తండాలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎంపీఓ ఆవుల కిషన్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శశికాంత్ గౌడ్, నాయకులు రాజేష్ నాయక్, రాంజీ నాయక్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అల్పాహారం అందించాలి

బొమ్మలరామారం : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో సోమవారం జరిగిన ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాల భవనాన్ని తొలగించి నూతన భవనాలను నిర్మించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లా వుడ్యా వెంకటేష్, కార్యదర్శి ధరావత్ జగన్ నాయక్, రాకేష్, అఖిల్, అన్వేష్, దామోదర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మోటకొండూర్: ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో నాయకులు చింటు, శివమణి తదితరులు ఉన్నారు.




చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేటలోని పూలే బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి విద్యార్థిని సంధ్య సోమవారం తెల్లవారుజామున పాఠశాల భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడటంతో రోదిస్తున్న కుటుంబీకులు, ఆర్థిక సాయం అందజేస్తున్న పాఠశాల సిబ్బంది

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రయత్నిస్తే ఊరుకోం

రామన్నపేట : రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిసే ఊరుకోమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య అన్నారు. సోమవారం రామన్నపేటలో జరిగిన పార్టీ గ్రామశాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.సమావేశంలో బొడ్డుపల్లి వెంకటేశం, బల్గూరి అంజయ్య, కందుల హన్మంత్, గొరిగె సోములు, గాదె నరేందర్, నీల ఐలయ్య, నాగటి ఉపేందర్, పులి భిక్షం, జితేందర్, శివకుమార్, లెనిన్, అంజయ్య పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

బొమ్మలరామారం : బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ ధర్నా చౌక్ వద్ద మంగళవారం తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోలగొని వెంకటేష్ గౌడ్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మైలారం రామకృష్ణ, కూర మల్లేష్, కట్టా శ్రీకాంత్ గౌడ్, జూపల్లి భరత్, బండి మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

చౌటుప్పల్ : హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో బీసీ ప్రజాప్రతినిధులు పోరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా ధర్నాకు సంబంధించి పోస్టర్లను సోమవారం పట్టణ కేంద్రంలోని పైలాన్‌పార్క్‌లో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య, నాగయ్య, పర్వతాలు, శ్రీనివాస్, బాలరాజు, శ్రీనివాస్, సత్యనారాయణ, రమేష్ పాల్గొన్నారు.